ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జడ్పీ చైర్‌పర్సన్

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ తనిఖీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల నమోదు శాతం పెంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. రాబోవు పరిక్షలలో పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణ సాధించాలని విద్యార్థులను కోరారు పాఠశాల సమస్యలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజ నేయులు మండల అధ్యక్షులు పద్మజా వినయ్ రెడ్డి ఎంపీడీవో అప్పాజీ ఎంఈఓ తోట శ్రీనివాసులు ప్రధానో పాధ్యాయులు నాయబ్ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 29 డిసెంబరు, 2024. 4 పేజీలు

ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మిని గోకులం షెడ్లను ప్రారంభించిన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న లిపల్లె పండుగలి కార్యక్రమంలో భాగంగా కందుకూరు మండలం పలుకూరు, జిల్లెలమూడి గ్రామాల్లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రైతులు కొండూరి సుస్మిత మరియు షేక్ మస్తానమ్మ నిర్మించుకున్న నూతన మినీ గోకులం షెడ్లను శనివారం ఉదయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా గ్రామములో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తమ గ్రామానికి విచ్చేసిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని గుర్రంపై ఊరేగిస్తూ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక పాడి రైతుల సంక్షేమ అభివృద్ధి చర్యల్లో భాగంగా మినీ గోకులం షెడ్లను నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వంలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందని, పాడి పరిశ్రమ రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాడి పరిశ్రమ రైతులకు పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తుందని తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప

2

అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం

వామపక్షాల ఆధ్వర్యంలో రేపు నెల్లూరు నగరంలో నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా చేసిన వ్యాకలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వామపక్ష నాయకులు తెలిపారు. ఈరోజు నగరంలోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ గౌరవించాలని, రాజ్యాంగంపై గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై విచక్షణ కోల్పోయి హోం మంత్రి అమిత్‌షా మాట్లాడడం సరైన పద్ధతి కాదు అని ప్రధాని వెంటనే అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 30వ తేదీ గాంధీ బొమ్మ నుంచి వీఆర్‌సి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన ర్యాలీ జరుగుతుందని ఇందులో ప్రజా సంఘాలు, అభ్యుదయ వాదులు, వామపక్ష వాదులు అందరూ పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని కూడా లక్ష్యం చేసుకుని రాజ్యాంగాన్ని మార్చాలి అనే లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందులో భాగమే పార్లమెంట్లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను అన్నారు. రాజ్యాంగం పై గౌరవంతో 30వ తేదీ ప్రతి ఒక్కరు కూడా ర్యాలీలో పాల్గొని నిరసన వ్యక్తం చేయాలని తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాంబాబు మాట్లాడుతూ హక్కులను హరించడంలో కేంద్ర ప్రభుత్వం ముందుండి పనిచేస్తుందన్నారు. ఇప్పటికే దేశంలో మైనారిటీలపై దాడులు చేస్తూ ఉందని ఇప్పుడు అమిత్ షా చేసిన వాక్యలు రాజ్యాంగంపై దాడేనని అన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలని అందులో హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. 30వ తేదీ జరుగు ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు షేక్ షాన్ వాజ్, రమణయ్య, సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, మంగళం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసులు పౌర హక్కుల సంఘం నాయకులు ఎల్లంకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాల్లో విక్రమ సింహపురి యూనివర్సిటీ అగ్రగామి

విశాలాంధ్ర, బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి యూనివర్సిటీలో డిసెంబరు 27, 28 తేదీలలో ఐఎస్ఓ మొదటి సంవత్సరం సర్వేలన్స్ ఆడిట్ నిమిత్తం ఐఎస్ఓ వాన్ టీమ్ సందర్శించింది. ఈ రెండు రోజులపాటు, ఐక్యూఏసి డైరెక్టర్ ఆచార్య అందే ప్రసాద్ ఆధ్వర్యంలో టీమ్ అధిపతి, లీడ్ ఆడిటర్ కె.వి. హరగోపాల్ యూనివర్సిటీలోని నాణ్యత ప్రమాణాలు, విధానాలు, నిర్వహణ పద్ధతులు, మౌలిక వసతుల పరంగా ఐఎస్ఓ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నతమైన పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంలో కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, మెరైన్ బయాలజీ విభాగాలను మరియు ఎగ్జామినేషన్, సెంటర్ లైబ్రరీ, కంప్యూటర్ సెంటర్, ల్యాబ్స్ ను సందర్శించి విభాగాల అధిపతులతో సంభాషించారు. యూనివర్సిటీ అభివృద్ధికి పలు సూచనలు ఇచ్చి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు ని కలిసి ఐసో టీమ్ అధిపతి కె.వి.హరగోపాల్ ఐసో 1వ సంవత్సర సర్వేలన్స్ కొనసాగింపు సర్టిఫికేట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఎస్ విజయ భాస్కర రావు మాట్లాడుతూ ఇది నాణ్యతా ప్రమాణాలు పాటించడంలో మన బృందం కృషి, అంకితభావానికి నిదర్శనం. ఐఎస్ఓ ప్రమాణాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయం అన్ని విభాగాల్లోనూ అమలు చేయగలిగిన నాణ్యతా విధానాలు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు దోహదపడతాయి. ఇది భవిష్యత్తులో మరింత విజయాలను అందించేందుకు మోటివేషన్‌గా పనిచేస్తుంది," అని చెప్పారు. అనంతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె సునీత గారు మాట్లాడుతూ "ఈ ఐఎస్ఓ సర్టిఫికేషన్ ప్రక్రియలో ప్రతి విభాగం అంకితభావంతో పనిచేయడం ద్వారా విశ్వవిద్యాలయం మరింత ఉన్నతమైన ప్రమాణాలను చేరుకుంది. ఇది మన నిర్వహణ విధానాలకు, మౌలిక వసతుల మెరుగుదలకు, మరియు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నిలిచే ప్రయత్నాలకు ప్రతిఫలంగా భావించవచ్చు. ఇలాంటి విజయాలు విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను పెంచడమే కాకుండా, అన్ని వర్గాలకు ప్రేరణనిస్తూ తదుపరి లక్ష్యాలను చేరుకోవడానికి మార్గదర్శకంగా నిలుస్తాయి," అని అన్నారు. ఐక్యూఏసి డైరెక్టర్ ఆచార్య అందే ప్రసాద్ మాట్లాడుతూ ఐఎస్ఓ టీమ్ అందించిన సూచనలను జాగ్రత్తగా పాటించి, మరింత మెరుగైన ప్రమాణాలను సాధించేందుకు ఐక్యూఏసి విభాగం అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. "మన నాణ్యతా ప్రమాణాలను నిరంతరం మెరుగుపరచి విద్యార్థుల ప్రగతికి అవసరమైన అన్ని వనరులను అందించేందుకు కృషి చేస్తాము," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ఆచార్య సి హెచ్. విజయ , పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్ .మధుమతి పాల్గొన్నారు.

నరకానికి రహదారిగా కట్టువపల్లి రోడ్డు

విశాలాంధ్ర - మనుబోలు:మనుబోలు మండలం కట్టువపల్లి గ్రామ రోడ్డు నరకానికి రహదారిగా మారిందని గ్రామ ప్రజలు ఆరోపించారు. శనివారం స్థానిక ప్రజలు మీడియాతో మాట్లాడుతూ కట్టువ పల్లి గ్రామంలో గత నెల రోజుల నుంచి రోడ్డు వర్షపు నీరు నిలిచి గుంటల మయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్కూలు బస్సు కూడా రావడం లేదని సుమారు కిలోమీటర్ వరకు నడిచి వెళ్లి స్కూల్ బస్సు విద్యార్థులు ఎక్కాల్సి వస్తుందని విన్నవించారు. ఇరుక్కొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకం చూడాల్సి వస్తుందని వాపోయారు. ముఖ్యంగా వ్యవసాయం చేసే రైతులు ప్రజలు విద్యార్థులు ఎంతమంది ఇబ్బందులు పడుతున్న ఆర్ అండ్ బి శాఖ నిద్రావస్థలో ఉండడం ఏమిటని ప్రశ్నించారు. కట్టువ పల్లి ప్రధాన అస్తవ్యస్తంగా ఉండడం పై గ్రామ ప్రజలు ముక్తకంఠంతో అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డు దుస్థితిని చూసి గ్రామంలోకి వాహనాలు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆరోపణలు చేస్తున్నారు. వచ్చే బస్సు కూడా బైపాస్ మీద వెళుతుండడంతో ప్రయాణికులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇకనైనా ఈ రోడ్డుకు ఆర్ అండ్ బి అధికారులు స్పందించి మోక్షం కలిగించాలని కోరారు. ఇదిలా ఉండగా స్థానిక నాయకులు టిడిపి నాయకులు నంద గోపాల్ రెడ్డి నాలుగు టిప్పర్లు మట్టి తోలి తాత్కాలిక మరమ్మత్తులు చేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో పిడూరు మల్లికార్జున్ రెడ్డి, వెంకట రమణయ్య ,మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా విక్రయిదారుడు అరెస్ట్

విశాలాంధ్ర- కావలి రూరల్: డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి టి. శ్రీనివాసరావు, డిస్టిక్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ నెల్లూరుకు చెందిన ఏ శ్రీనివాసులు నాయుడు ఆదేశాల మేరకు కావలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాసులు, ఎస్సై యం.దేవికతో కలిసి ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరములకు పాల్పడుతున్న వారిపై దాడులు నిర్వహించారు. కావలి మండలం గౌరవరం గ్రామంలోని యానాది సంఘానికి చెందిన గురునాథం రమణయ్య అక్రమంగా నాటు సారా తయారు చేస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న రెండు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. నాటు సారాకు సిద్ధంగా ఉన్న 100 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కావలి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ ఎస్ శ్రీనివాసులు తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబులు,కానిస్టేబులు పాల్గొన్నారు.

వరి రైతులూ ఆందోళన వద్దు

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలంలో నాటిన 15048 (తెలంగాణ మసూర), 1638 రకాలు నాటిన నెల రోజులకే ఎన్ను తీస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ రెండు రకాలు స్వల్పకాలిక రకాలు మరియు పంట కాలం 120 రోజులు మాత్రమే. 20 రోజుల నారు నాటుకోవాలి. 30 రోజుల నారు నాటిన, ఎక్కువ రోజులు ఎండ కాయకుండా వాన కురుస్తూ, మబ్బులు కమ్మిన చల్లని వాతావరణం లో ఈ విధంగా వరి నాటిన నెల రోజులకే ఎన్ను తీస్తుంది. ఇటువంటప్పుడు ఎకరాకు ఒక బస్తా యూరియా నీరు లేకుండా చూసి చల్లాలి. తరువాత రెండు రోజులు నీరు కట్టకూడదు మరలా వారం తర్వాత ఇంకో బస్తా యూరియా సగం బస్తా పొటాషి చల్లితే ఉన్న ఎన్నులు పోయి పక్కన కొత్త పిలకలు వచ్చి పంట మామూలుగా పండుతుంతని జలదంకి మండల వ్యవసాయ అధికారి శైలజ తెలిపారు

రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర -మనుబోలు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులందు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తాహసిల్దార్ సిహెచ్ సుబ్బయ్య అన్నారు. శనివారం మనుబోలు మండలంలోని కటువపల్లి, కొలనుకుదురు గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ గ్రామీణ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల సాధనకు రెవెన్యూ సదస్సులు వేదికలుగా ఉన్నాయని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమస్యను బట్టి కాల పరిమితి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రైతులు ఇచ్చిన అర్జీలు అన్నిటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు. ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ తమకు పట్టాలు ఇవ్వాలని తమ దృష్టికి ఈ సదస్సులో తీసుకొని వచ్చారని అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో రిసర్వేలో జరిగిన తప్పులు తేడాల వలన అనేక సమస్యలు వచ్చాయని వాటిని అర్జీల రూపంలో స్వీకరించి ఆన్లైన్ చేసి ప్రతి సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడికి ఇక్కడే పరిష్కరించి ఉచితంగా సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నంద గోపాల్ రెడ్డి, పిడూరు మల్లికార్జున్ రెడ్డి, మహేంద్ర, నిఖిల్ రెడ్డి, పి.సునీల్ రెడ్డి, బత్తల సునీల్ కుమార్ రెడ్డి, అధికారులు: ఆర్ ఐ నారాయణ, మండల సర్వేయర్ శ్రీనివాసులు, వి ఆర్ ఓ నాగేశ్వరరావు, రైతులు తదితరుల పాల్గొన్నారు.

వైసీపీ తప్పిదాలను సరి చేసేందుకు రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: గత వైసిపి ప్రభుత్వం రైతుల భూములకు చేసిన తప్పిదాలను సరి చేసేందుకే కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. రాసుకోవటం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను సర్వేపల్లి నియోజకవర్గంలో దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. శనివారం మండలంలోని తాళ్లపూడి పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూఅక్రమాలే నాని తెలిపారు. ప్రజలెవరూ కోరుకోని రీ సర్వే పేరుతో కొత్త వివాదాలు హెచ్ఆర్ అన్నారు.రాళ్ల మీద పేర్లు, పాసు పుస్తకాల మీద ఫొటోలు వేసుకోవాలనే పిచ్చితో భూరికార్డులను గందరగోళంగా మాచారన్నారు. ఏ ఊరికి వెళ్లినా రీసర్వే పేరుతో తమ భూముల విస్తీర్ణాన్ని తగ్గించేశారని రైతులు ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులను మా కూటమి ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు.రెవెన్యూ అధికారులు ప్రతి గ్రామానికి వెళ్లి ఓపికగా అర్జీలు స్వీకరిస్తున్నారు అన్న రు.రైతుల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని ఆర్టీజీఎస్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ చేస్తున్నారని తెలిపారు.ప్రతి సమస్యను నిర్ణీత సమయంలోపు పరిష్కరించే అంశాన్ని స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దుర్మార్గమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసిందని తెలిపారు.రీ సర్వేలపై జగన్మోహన్ రెడ్డి పేర్లు, పాసు పుస్తకాలపై ఫొటోలను తొలగించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కూడా త్వరలో అమలులోకి రానందని తెలిపారు. భూఅక్రమాలకు పాల్పడిన వారందరూ జైలు ఊచలు లెక్కపెట్టాల్సిన పరిస్థితి వచ్చే అవకాశం ఉందన్నారు.మదనపల్లి ఫైల్స్ కు మించి అక్రమాలు సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో జరిగాయని తెలిపారు.అప్పటి ఎమ్మెల్యే అండ చూసుకుని చాలా మంది పెద్ద రెడ్లు ఇష్టారాజ్యంగా భూఅక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు.వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పులకు కాకాణి సొంత మండలం పొదలకూరులో ఇద్దరు తహసీల్దార్లు సస్పెన్షన్ గురయ్యారని తెలిపారు.మనుబోలు మండల పరిధిలో చెన్నై- కోల్ కతా జాతీయ రహదారి పక్కన విలువైన భూములను అన్యాక్రాంతం చేశారని తెలిపారు. కృష్ణపట్నం పోర్టు రోడ్డులో ఎకరా రూ. 1.50 కోట్లు విలువ చేసే 57 ఎకరాల భూమిని రూ.15 లక్షల చొప్పున అల్లుడి కంపెనీ పేరున రాసేసుకున్నాడని తెలిపారు.ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అమలులోకి రాగానే ప్రతి అక్రమ బాగోతాన్ని వెలుగులోకి తీసుకొస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శిబొమ్మి సురేంద్ర, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నీలం మల్లికార్జున యాదవ్, శ్రీనివాసులు రెడ్డి, రమణ రెడ్డి, సునీల్ యాదవ్, పరశురాం, కృష్ణయ్య, పల్లికొండ సీనయ్య, పొట్టెంపాడు, పైనాపురం, పంటపాలెం , బ్రహ్మదేవం సాగునీటి సంఘం అధ్యక్షులు పార్లపల్లి శ్రీనివాసులురెడ్డి, ముసునూరు రామ్మోహన్ రెడ్డి, ముసుకూరు మురళీధర్ రెడ్డి, ఆలూరు విష్ణువర్ధన్ రావు,పైన పురం సర్పంచ్ కావలి విజయకుమార్, సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు నరసారెడ్డి, వివేకానంద రెడ్డి, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లి మరియు యువ నాయకులు నారా లోకేష్ సహకారంతో ప్రభుత్వం చేపట్టిన మిని గోకుల పథకం రైతులకు సహాయం చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణ అభివృద్ధికి గట్టి బలం లభిస్తుందని ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలు పశువుల పెంపకం రంగాన్ని మరింత ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఇంటూరి నాగేశ్వరరావులి తెలిపారు..కందుకూరు నియోజకవర్గంలో మొదటి దశలో 89 షెడ్లు మంజూరయ్యాయని, కందుకూరు మండలంలో 18, గుడ్లూరు మండలంలో 21 ఉలవపాడు మండలంలో 29 మరియు వలేటివారిపాలెం మండలంలో 21 మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. గోకులం పథకం కింద షెడ్లు నిర్మించే పశువుల పెంపకం దారులకు 90 శాతం సబ్సిడీతో గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం దారులకు 70 శాతం చొప్పున ప్రభుత్వం రాయితీలు కల్పిస్తూ చిన్న సన్నకారు రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారుఈ సందర్భంగా పలువురు గ్రామంలో మౌలిక వసతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యలు పరిష్కరించాలని అక్కడ ఉన్న అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రత్నజ్యోతి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జె. బాబురావు, మండల పార్టీ అధ్యక్షుడు నార్ని రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు, పార్టీ నాయకులు యడ్లపల్లి వెంకట నరసింహం, బోయపాటి రమేష్, బెజవాడ శ్రీను, రావెళ్ల వెంకటేశ్వర్లు, ముప్పాల శ్రీనివాసులు, ఈదర సుధాకర్ మరియు అన్ని గ్రామ పార్టీ నాయకులు కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

జాతీయ బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకు

చైర్మన్ అరిగెల నాగేంద్రసాయి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: జాతీయ బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకులు కూడా పనిచేస్తున్నాయని అనటలో ఎటువంటి సందేహం లేదని దీని నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్అరిగేలా నాగేంద్ర సాయి అన్నారు. శనివారం నెల్లూరులోని బ్యాంకు ఆవరణంలో జరిగిన 109వ మహాజన సభలో ఆయన మాట్లాడుతూ2025 వ సంవత్సరంనుసహకార సంవత్సరముగా ప్రకటించడం జరిగిందని ఈ సందర్భంగా సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఇప్పటికే కేంద్రం మంత్రి అమిత్ షా ప్రకటించారు ఏది ఏమైనా రానున్ననూతనసంవత్సరంలో సహకార రంగ ని మరింత బలోపేతం చేసే ఎందుకు నెల్లూరు బ్యాంక్ ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ సహకరించాలని బ్యాంకులో ప్రతి ఒక్కరు అర్జీలను ఓపెన్ చేయాలని ఈ సందర్భంగా అరిగేలా సాయి కోరారు అదే విధంగా బ్యాంకు వేదయపాలెం బ్రాంచ్ కి కూడా సొంత భవనాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు ఈ సమావేశంలో బ్యాంకు ఉపాధ్యక్షులు నల్లగండ్ల శ్రీనాథ్ పాలకవర్గ సభ్యులు కెవినోర్సు,పిజయకోటేశ్వరరావు, షేక్ అమర్ ఖాసీం,మజ్జిగ ప్రభాకర్ రెడ్డి, కే శ్రీనివాస్ మూర్తి అట్రావనం నాగలక్ష్మి, కంచి వెంకటేశ్వరరావు మన్నెం జీవన్ శేఖర్ రెడ్డి బ్యాంకు ఇన్చార్జి సీఈవో అనిత, బ్యాంకు సిబ్బంది,సభ్యులు, డిపాజిటర్లు,ఖాతాదారులు పాల్గొన్నారు

బసిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని 31వ డివిజన్, రామకోటయ్య నగర్ చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిల్ల ఆదిరెడ్డిని నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం ఆదాల ప్రభాకర్ రెడ్డి శనివారం పరామర్శించారు. బోయిల్ల ఆదిరెడ్డి తండ్రి బోయిల్ల బసిరెడ్డి ఇటీవల కాలం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ ఆదాల బోయిల్ల బసిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బోయిల్ల ఆదిరెడ్డి పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, అక్కి చంద్రారెడ్డి, స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, మంగల్లపూడి శ్రీకాంత్ రెడ్డి, ఉడతా మురళీ యాదవ్, కొండేటి నరసింహారావు, కల్లూరు లక్ష్మీరెడ్డి, షేక్ అల్లాబక్షు, బెల్లంకొండ వెంకయ్య, నాని, శ్రీఆదిత్య తదితరులు ఉన్నారు.

ప్రచార జాతను విజయవంతం చేయండి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న స్వర్ణోత్సవాల లో భాగంగా ప్రచార జాత తేదీ 30.12.2024 సోమవారం సాయంత్రం 5:30 గంటలకు కందుకూరు చేరుకుంటుందని ఆ ప్రచార జాతను ఈ ప్రాంత కార్యకర్తలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్ నాయకులు కోరారు.

యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు: ఏవో

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలంలోని మడమనూరు గ్రామంలో యూరియా అధిక ధరల విక్రయాలపై మండల వ్యవసాయ అధికారి స్పందించి అధికారులు మడమనూరు గ్రామంలో శనివారం ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించాలని కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ శాఖ అధికారి జహీర్ బాషా ఆదేశాలు జారీ చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

బిజెపి మండల అధ్యక్షుడిగా ముడి కిషోర్ రెడ్డి

విశాలాంధ్ర -జలదంకి: పని చేసే సామాన్య కార్యకర్తలకు కూడా పదవులు వర్తిస్తాయని అది భారతీయ జనతా పార్టీలోనే సాధ్యమవుతుందని మరోసారి నిరూపణ అయింది. గత పది సంవత్సరాలుగా జలదంకి మండల భారతీయ జనతా పార్టీలో కార్యకర్త నుంచి పలు బాధ్యతలలో పనిచేసిన జలదంకి గ్రామ నివాసి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా ముడి కిషోర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు %o% జిల్లా బిజెపి ఎన్నికల సహ కన్వీనర్ అంచిపాకు కమల, మండల ఎన్నికల అధికారి పాలగొల్లు నారాయణరెడ్డి ముడి కిషోర్ రెడ్డి ని మండల అధ్యక్షుడిగా ధ్రువీకరిస్తూ కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు చల్లా హనుమా రెడ్డి, జిల్లా కార్యదర్శి మారెళ్ళ బ్రహ్మారెడ్డి, సీనియర్ నాయకులు బందారు తిరుపతిరెడ్డి సమక్షంలో ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ముడి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నా కష్టాన్ని గుర్తించి,నా మీద నమ్మకంతో జలదంకి మండల బిజెపి పెద్దలు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొని మండల అధ్యక్షుడుగా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని పార్టీ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. జలదంకి మండల ప్రముఖ్ గా రామాల కృష్ణారెడ్డిని నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షులు వడ్డే శ్రీనాథ్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పరుసు మధు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వంటేరు రాకేష్, బీసీ సెల్ అధ్యక్షులు పచ్చారి రంగయ్య , ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బలబద్ర ప్రభాకర్ , చీదర్ల మల్లికార్జున, యువ మోర్చా మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి సాయి, యువ నాయకులు సన్నికంటి తరుణ్ కుమార్, ఆతిన చైతన్య యాదవ్, కమతం బాలకోటయ్య యాదవ్, కుట్టు బోయిన ప్రవీణ్ కుమార్ యాదవ్, కామేపల్లి మణికంఠ, భీమవరపు మహేష్, శనివరపు ప్రవీణ్ కుమార్, గణాది మహేష్ , ఆలేటి సాయి, పచారి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర-మనుబోలు:మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్యా స్వామి వారి యొక్క దేవస్థానం వద్ద ఈరోజు శనివారం శని త్రయోదశి సందర్భంగా విశేషంగా స్వామి వారికి అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగినది స్వామికి పంచామృత అభిషేకం దునిపూజ మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా పోలంరెడ్డి వెంకురెడ్డి, వెంకట నాగేశ్వరి, దంపతులు వ్యవహరించారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది.

అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని కోరుతూ

డిసెంబర్ 30న వామపక్షాల నిరసనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -కావలి : ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాల్లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మీద కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అవమానకరమైన వ్యాఖ్యలు చేస్తూ, అంబేద్కర్ను అభిమానించేవారిని ఎగతాళి చేస్తూ, అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్ గా మారిందనీ, ఆ జపంఏదో దేవుడ్ని తలుచుకుంటే స్వర్గమన్నా వచ్చేదంటూ అత్యంత అవమానకర వ్యాఖ్యలు చేశారని చెప్పారు. ఈ వ్యాఖ్యలను దేశం యావత్తు ఖండించి, దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అయినా అమిత్ షా , ప్రధాని మోడీ ఏమీ పట్టనట్లే ఉన్నారనీ, పైపెచ్చు ప్రధాని మోడీ అమిత్ షా వ్యాఖ్యల్ని సమర్థిస్తూ మాట్లాడుతున్నారని చెప్పారు. రాజ్యాంగం గురించి పార్లమెంటులో చర్చజరుగుతుండగా, ఆ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను అవమానించడమంటే,రాజ్యాంగాన్ని అవమానించడం, పరోక్షంగా రాజ్యాంగాన్ని కూడా తిరస్కరించడమే అవుతుందని అన్నారు. మోడీ సర్కార్ రాజ్యాంగం గురించి నిత్యం జపం చేస్తూ, మరోవైపుఅదే రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలోనే వామపక్షపార్టీలు డిసెంబర్22న సమావేశమై అమితా వ్యాఖ్యల పట్ల తీవ్ర వ్యతిరేకత నివ్వక్తం చేస్తూ, నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించాయని తెలిపారు. దానిలో భాగంగా ఈనెల 30న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నామని చెప్పారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా డిసెంబర్ 30వ తేదీ సాయంత్రం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేయనున్నట్లు వామపక్ష నాయకులు తెలియజేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన వామపక్ష పార్టీల సమావేశంలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, కృష్ణ, పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కరవది భాస్కర్, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్. లక్ష్మీరెడ్డి, స్త్రీ విముక్తి నాయకులు ఎల్ శ్యామల తదితరులు పాల్గొన్నారు

మన్మోహన్ సింగ్‌కు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి నెల్లూరు మాజీ ప్రధాని, పద్మ విభూషణ్ మన్మోహన్ సింగ్ మృతి కి కాంగ్రెస్ పార్టీ ఇందిరా భవన్ లో ఘనంగా నివాళు లర్పించింది.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నిజాయితీపరుడు నిరాడంబరుడు ఆర్థికవేత్త సంక్షోభ సమయంలో భారతదేశాన్ని అభివృద్ధి పదములో తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు మన్మోహన్ సింగ్ అని ఉపాధ్యక్షుడు బాల సుధాకర్ గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలో భారతదేశం ఆర్థికంగా అగ్ర పదాన నిలబడేందుకు ప్రధాన కారకుడు, మన్మోహన్ సింగ్ అని,పేదల ఆకలి తీర్చేందుకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం, విద్యా హక్కు చట్టం సమాచార హక్కు చట్టం ఎస్ ఇజెడ్ , ఆధార్ , మహిళలకు ఆస్తి హక్కు చట్టం లాంటి అనేక పథకాలను తీసుకుని వచ్చిన మహానుభావుడు మన్మోహన్ సింగ్ అని మీడియా ఇంచార్జ్ సంజయ్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు ఆయన ఆశయాలను కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు మోహన్ రెడ్డి, అల్లావుద్దీన్, మల్లికార్జున్ రెడ్డి, లీగల్ సెల్ సుధీర్, యూత్ కాంగ్రెస్ గణేష్ , సుజాత సేవాదళ్, ఇర్ఫాన్, కిషోర్, సుధాకర్ రెడ్డి,రెహమాన్ హాజీ అనీఫ్ ఆదినారాయణ సమీర్ బద్రి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సస్పెండ్

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ఎం. విజయలక్ష్మిని సస్పెండ్ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇన్చార్జి పంచాయితీ కార్యదర్శిగా పని చేసిన సమయంలో నుడా అనుమతులు లేని లే అవుట్లకు అనధికార అనుమతులు ఇవ్వడంతో పాటు పంచాయితీలో పలు అవకతవకలకు పాల్పడినట్లు రుజువు కావడంతో జిల్లా అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

సమస్యలు పరిష్కరించేందుకే రెవిన్యూ సదస్సులు

విశాలాంధ్ర-జలదంకి: రైతుల సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవిన్యూ గ్రామ సదస్సులు రాష్ట్రం లో నిర్వహిస్తుందని జలదంకి మండల తహసీల్దార్ ప్రమీల తెలిపారు.శనివారం కేశవరం పంచాయతీ పరిధిలోని తిమ్మసముద్రం సచివాలయంలో రెవిన్యూ సదస్సు సర్పంచ్ రావి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రైతులు నుంచి ఎక్కువ సంఖ్యలో అర్జీలు అధికారులకు వచ్చాయి.సర్వేలో తమకు పూర్తి విస్తీర్ణం 1 బీ లు రాలేదని కొందరు, రికార్డులలో తమ పొలాలు నమోదు చేయాలని వినతులు అందాయి.తిమ్మసముద్రం చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు తల్లపనేని మధుసూదన్ నాయుడు మాట్లాడుతూ చెరువు ఆక్రమణలకు గురైందని సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్ ,ఆర్ఐ శ్రీజ, సర్వేయర్ శోభన్ బాబు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మ్యాన్ హోల్స్ వెంటనే ఎత్తి చేయించండి: ఉచ్చి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు:బాలాజీ నగర్, ఏసి నగర్ సమస్యలపై తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి, మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్‌ని కలిసి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా ఉచ్చి కమిషనర్ తో మాట్లాడుతూ మంత్రి నారాయణ, నుడా చైర్మన్ కోటంరెడ్డి సహకారంతో బాలాజీ నగర్ ఏసి నగర్ ప్రాంతాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని, ఏసి నగర్ ప్రాంతానికి తాగునీరు సరఫరా చేసే ఏసి నగర్ వాటర్ ట్యాంక్ పిల్లర్స్ దెబ్బ తిన్నాయని, ఆ ట్యాంక్ 1987 లో నిర్మాణం చేశారని, వెంటనే మరమ్మత్తు చేసి ట్యాంక్ దెబ్బ తినకుండాచర్యలు తీసుకోవాలని కోరారు.వేపదొరువు మెయిన్ రోడ్ లో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి స్కూటర్లు మీద వెళ్లే వారు వాటిలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని వెంటనే రోడ్డు మట్టానికి ఎత్తు చేయమని కోరడం జరిగింది.అదే విధంగా వేపదొరువు రెండవ వాటర్ ట్యాంక్ క్రింద నీటి మడుగు ఏర్పడి విష సర్పాలు చేరి అక్కడ నివసించే పేదల ఇళ్లల్లోకి వస్తున్నాయని, వెంటనే గ్రావెల్ తో రెండవ ట్యాంక్ క్రింద నీటి మడుగు పూడ్చి ప్రమాదకర సర్పాల నుంచి స్థానికులకు ఇబ్బంది లేకుండా చేయమన్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ వెంటనే ఈ పనులు పూర్తి చేయమనిఆదేశించడం జరిగింది.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు

కార్పొరేషన్ ఘన నివాళి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: మాజీ ప్రధాని, పద్మ విభూషణ్ మన్మోహన్ సింగ్ మృతికి నెల్లూరు నగర పాలక సంస్థ ఘనంగా నివాళులర్పించింది. మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్య తేజ లు శనివారం కార్పొరేషన్ ప్రాంగణంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నిజాయితీపరునిగా, నిరాడంబరునిగా, ఆర్థిక వేత్తగా సంక్షోభంలో భారతదేశాన్ని అభివృద్ధి పదంలో తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేసిన మహనుభావుడు మన్మోహన్ సింగ్ అని వారు కొనియాడారు. ప్రపంచంలో భారతదేశం ఆర్థికంగా అగ్ర స్థానంలో నిలబడేందుకు ప్రధాన కారకుడు మన్మోహన్ సింగ్ అని, పేదల ఆకలిని తీర్చేందుకు ఎన్ఆర్ఏజిఎస్ పథకం, విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఎస్.ఈ.జెడ్, ఆధార్, మహిళలకు ఆస్తి హక్కు చట్టం లాంటి అనేక పథకాలను తీసుకొని వచ్చిన ఆదర్శనీయుడు మన్మోహన్ సింగ్ అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డి.సి.పి పద్మజ, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ ఇన్ స్పెక్టర్ సస్పెండ్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నెల్లూరు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగంలో పూర్తిస్థాయి ప్రక్షాళన చేపడుతున్నామని, గతంలో అక్రమాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని కమిషనర్ సూర్యతేజ స్పష్టం చేశారు. ఇందులో భాగము గా స్థానిక చిల్డ్రన్స్ పార్క్ సమీపంలోని నివా హాస్పిటల్ పూర్తిస్థాయిలో ప్రారంభమై, వైద్య సేవలను కొనసాగుతున్నప్పటికీ ఆస్తి పన్ను విధించకపోవటాన్ని గత తనిఖీల్లో కమిషనర్ గుర్తించి భవన యజమానులకు నోటీసులను అందజేశారు. నోటీసులకు స్పందించిన హాస్పిటల్ నిర్వాహకులు అప్పటి స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె కృపాకర్ సూచనల మేరకు తాము ఆస్తి పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ ఇప్పటివరకు చెల్లించలేదని, అతను సూచించిన విధంగా నడుచుకున్నామని లిఖితపూర్వక వివరణ ద్వారా తెలియజేశారు. ఆ వివరణ ఆధారంగా ప్రస్తుతం సానిటరీ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కృపాకర్‌ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా అప్పటి సంబంధిత రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు, రాజేశ్వరీ లకు నోటీసులు అందజేసి వివరణ ఇవ్వాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

ఎంపీడీవోపై దాడి హేయమైన చర్య

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఎంపిడివో కార్యాలయ సిబ్బంది

విశాలాంధ్ర- కావలి రూరల్: అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా పనిచేస్తున్న జవహర్ బాబు పై భౌతిక దాడులు చేయటం హేయమైన చర్య అని, ఈ అనైతిక చర్యను ఖండిస్తున్నామని కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి తెలిపారు. శనివారం కావలి మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అందరు కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పై కొందరు దుండగులు భౌతిక దాడులు చేయటం హేయమైన చర్యని, దీనిని అందరం ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన నిందితులను వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి, మరియు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొనిదల పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి బాధితుడిన్ని పరామర్శించి నిందితులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. యుద్ధ ప్రాతిపదికన స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా కావలి మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మండల పరిషత్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మండలంలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించుకుందాం: జడ్పీ చైర్ పర్సన్

విశాలాంధ్ర-ఉదయగిరి : మండలంలో మేలుకొని ఉన్న సమస్యలను కలిసికట్టుగా పరిష్కరించుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోని స్త్రీ శక్తి భవనంలో మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు మూలే పద్మజా వినయ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది మొదటిగా భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉదయగిరి మండల ప్రజా పరిషత్ సాదారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరైనందుకు నాకు చాల సంతోషకరంగా ఉంది.జిల్లాలోని అన్ని మండలాలకు జిల్లా ప్రజా పరిషత్ 15వ ఆర్థిక సంఘం, జిల్లా పరిషత్ సాధారణ నిధుల ద్వారా మండలాలలో అభివృద్ధి పనులు చేపట్టుటకు నిధులు విడుదల చేయడం జరిగినది ఆమె తెలిపారు. అదే విధముగాఉదయగిరి మండలంనకు జిల్లా ప్రజా పరిషత్ 15వ ఆర్థిక సంఘ నిధుల నుంచి 09 పనులకు గాను 41 లక్షల రూపాయలు జిల్లా ప్రజా పరిషత్ సాధారణ నిధుల నుంచి 25 పనుల కోరకు 64 లక్షల 20 వేల రూపాయలను మంజూరు చేయడమైనది.అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో మండలములోని ప్రజా ప్రతినిధులను తప్పక ఆహ్వానించి, వారి భాగస్వామ్యముతో ప్రగతి పథములో ముందుకు తీసుకెళ్లాలని అందరు మండల స్థాయి అధికారులను కోరారు అన్ని శాఖల గ్రామ స్థాయి మండల స్థాయి అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మండలము లోని అన్ని వర్గాల ప్రజలకు సకాలంలో త్వరితగతిన అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానిక జడ్పిటిసి మోడీ రామాంజనేయులు మండల అధ్యక్షురాలు మోలే పద్మజ వినయ్ రెడ్డి రెడ్డి మండల అభివృద్ధి కొరకు పాటు పాటుపడుతున్నారని వారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. జిల్లా ప్రజా పరిషత్ తరపున మన ఉదయగిరి మండల అభివృద్ధి కొరకు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ గా మీకు ఎళ్ళవేళలా అందుబాటులో ఉంటానని ఉన్నారు రానున్న పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి వారి వారి పాఠశాలలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మను శాలవాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంల ఎంపీడీవో ఏ అప్పాజీ మండల ఉపాధ్యక్షులు మట్ల శాంతి గుండుపల్లి మాలకొండయ్య చౌదరి అన్ని శాఖల అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

కొత్త సినిమా విడుదలప్పుడు

అధిక డబ్బులకు వసూలు చేసేందుకు ప్రత్యేక జీఓలు ఇవ్వవద్దు

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర -కావలి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త సినిమ విడుదలప్పుడు అధిక డబ్బులకు వసూలు చేసేందుకు ప్రత్యేక జీఓలు ఇవ్వవద్దు అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. శనివారం ఆర్‌డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం అందచేసారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ సినిమా రిలీజ్ అప్పుడు అగ్రహీరోలకు కొత్త జీఓలు ఇవ్వడం వలన 100రూపాయిల టిక్కెట్ 1000 రూపాలకు, 150 టిక్కెట్ 2వేలకు అమ్ముకుం టున్నారని తెలిపారు. అధికార పార్టీ వారిని సినిమావారు ప్రలోభ పరిచి ప్రత్యేక జోఓలు వచ్చే విధంగా చేసి వందల కోట్ల రూపా యిలు సామాన్య ప్రేక్షకుడి దగ్గర దోచుకుంటున్నారని తెలిపారు. తద్వారా అధిక ప్రచారం చేసి ప్రేక్షకులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సహకరించడం దుర్మార్గమైన విషయం అన్నారు ఈ సినిమాల వలన సామాజానికి ఎటువంటి ప్రయోజనం ఉండటం లేదన్నారు. ప్రత్యేక జీవోలు ఇచ్చినందువలన వినోదపు పన్ను, ఆదాయపపన్ను, దియేటర్లకు వచ్చే పన్ను ఎగ్గొడుతు న్నార న్నారు. దొంగలను తయారుచేసే విధంగా సినిమాలు ఉంటున్నా యన్నారు. తక్షణమే జిఒ రద్దు చేయాలన్నారు. ఒక సామాజిక బాధ్యత లేకుండా పోతుందన్నారు. సినిమా దియేటర్ల వద్ద చనిపో యిన వారిని అసలు పట్టించుకోవడం లేదన్నారు. అగ్రహీరోలు టీ త్రాగడానికి దుబాయికి, భోజనానికి మలేషియాకు పోతున్నారని తెలిపారు. ముక్కుపిండి పన్నులు వసూలు చేయాలన్నారు. ప్రత్యేకజోవోలు ఇవ్వకుడదన్నారు. ఇస్తే ఉద్యమాలు చేస్తామన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో జనార్దన్, హుస్సేన్, వెంకటరత్నం పాల్గొన్నారు.

శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని

దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని శనివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దర్శించుకున్నారు.ముందుగా ఆలయ అధికారులు, వేదపండితులు ఎమ్మెల్యే గారికి స్వాగతం పలికారు.అనంతరం అన్నదాన సత్రంలో భక్తులకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.. భక్తులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని దేవస్థానం అధికారులకు తెలియజేశారు.. ఆలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈవో గారికి పలు సూచన చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మరిడి నాయుడు,పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, కాకుమాని హర్ష, మోహన్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

రథయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి : 9వ శ్రీశ్రీ గౌర నితాయ్ (కృష్ణ – బలరామ్) రథయాత్రను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం జెండా ఊపి ప్రారంభించారు. రథయాత్ర కావలి పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కు ఇస్కాన్ సభ్యులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. రథయాత్రలో పాల్గొన్న ఆయన రథం తో పాటు నడిచారు. పెద్ద ఎత్తున విచ్చేసిన ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఎమ్మెల్యే రథయాత్రలో పాల్గొన్నారు.. సృష్టిలోని జీవరాసులలో మనిషి ప్రత్యేకతను ఈ సందర్భంగా వివరించారు. మానవ జన్మ కల్పించిన దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలని, సాటివారికి సేవ చేయాలని కోరారు. హరే రామ, హరే కృష్ణ శ్లోకం గురించి వివరించి అందరినీ ఆకట్టుకున్నారు.